RNI-TELTEL/2017/72695

14 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :191

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## చంద్రబాబుకు మద్దతుగా వేలాదిగా తరలి వచ్చిన ఐటీ ఉద్యోగులు..

## విప్రో సర్కిల్ వద్ద ఉద్రిక్తత

- చంద్రబాబుకు సంఘీభావంగా ఐటీ ఉద్యోగుల ఆందోళన
- సైకో పోవాలి.. సైకిల్ రావాలని నినాదాలు
- జగన్ కు ఐటీ ఉద్యోగులు బుద్ధి చెపుతారని హెచ్చరిక

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబాద్ గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ చంద్రబాబు నినాదాలతో మారుమోగుతోంది. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ వేలాది మంది ఐటీ ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినదిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు

వివరాలు 2లో..

## కుర్చీలతో కొట్టుకున్నరు

### రసాభాసగా సత్తుపల్లి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం
### మానవతారాయ్, మట్టా దయానంద్ వర్గాల పరస్పర దాడులు
### మీటింగ్ మధ్యలోంచి వెళ్లిపోయిన రేణుకా చౌదరి

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి.. (సెప్టెంబర్ 13న) జరిగిన సత్తుపత్తి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం రసాభాసగా మారింది. నియోజకవర్గానకి చెందిన మానవతారాయ్, మట్టా దయానంద్ వర్గం ఒకిరిపై ఒకరు దాడులకు దిగారు. మాజీ మంత్రి రేణుకా చౌదరి ఎదుటే బాహాబాహీకి దిగారు. పోటాపోటీగా నినాదాలు చేస్తూ కుర్చీలతో కొట్టుకున్నారు. పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. దీంతో రేణుకాచౌదరి సమావేశం మధ్యలోనే వెళ్లిపోయారు.



# కిషన్ రెడ్డి అరెస్ట్..

## ఇందిరా పార్క్ వద్ద ఉద్రిక్తత

- నేడు ఉదయం 6 వరకు నిరాహార దీక్ష చేస్తానన్న కిషన్ రెడ్డి
- నిన్న సాయంత్రం వరకే అనుమతి ఉందన్న పోలీసులు
- బీజేపీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తీవ్రవాగ్వాదం
- కిషన్ రెడ్డి దీక్షను భగ్నం చేసి, అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీజేపీ 24 గంటల ఉపవాస దీక్ష కొనసాగిస్తున్న కిషన్ రెడ్డిని పోలీసులు సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ 24 గంటల ఉపవాస దీక్షకు పోలీసులు సెప్టెంబర్ 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకే అనుమతి ఇచ్చారు. అయితే సాయంత్రం 6 అయ్యాక దీక్షా శిబిరాన్ని ఖాళీ చేయాల్సిందిగా పోలీసులు కిషన్ రెడ్డిని కోరారు. కానీ కిషణ్ రెడ్డి సెప్టెంబర్ 14వ తేదీ ఉదయం వరకు దీక్ష చేస్తామనడంతో పోలీసులు అందుకు అనుమతి నిరాకరించారు. దీంతో కిషన్ రెడ్డి దీక్షను భగ్నం చేశారు. సాయంత్రం ఆరు గంటల నుంచి పోలీసులకు, కిషన్ రెడ్డికి మధ్య వాగ్వాదం కొనసాగింది. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో బీజేపీ కార్యకర్తలను పక్కకు తప్పించి కిషన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఢిల్లీ లీక్కర్ కేసులో కీలక పరిణామం, అప్రూవర్‌గా మారిన రామచంద్రపిళ్లై!

సీఆర్పీసీ సెక్షన్ 164 కింద న్యాయమూర్తి ఎదుట అప్రూవర్‌గా మారినట్లు వార్తలు

ఇటీవలే ఆయన ఆస్తులను అటాచ్ చేసిన దర్యాప్తు సంస్థ

గతంలోను అప్రూవర్‌గా మారి, ఉపసంహరించుకున్న పిళ్లై



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న వ్యాపారవేత్త అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా


వివరాలు 2లో..

## జమ్మూలో ఉగ్రవాదుల ఘాతుకం.. ముగ్గురు అధికారులు మృతి

అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదుల ఘాతుకం

మృత్యువాతపడినవారిలో ఆర్మీ కల్నల్, మేజర్, డీఎస్పీ

భారీ కాల్పుల మధ్యే పోలీస్ అధికారి మృతదేహం లభ్యం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జమ్మూ కశ్మీర్ లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. భద్రతా దళాలు స్పందించి ఎదురు కాల్పులు జరిపారు. ఉగ్రవాదులకు, ఆర్మీకి మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు అధికారులు వీరమరణం పొందారు. ఈ కాల్పుల్లో ఆర్మీ కల్నల్ మన్‌ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధోన్‌చక్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ హుమాయున్ భట్ లు చనిపోయారు. మన్‌ప్రీత్ సింగ్ 19 రాష్ట్రీయ రైఫిల్ కు చెందిన వారిగా గుర్తించారు. ఉగ్రవాదులు దాక్కున్న

వివరాలు 2లో..

## రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి.. ఎన్నికల సమయంలో చూసుకోవచ్చు!



తెలంగాణలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్న కేటీఆర్

పరిశ్రమల కోసం సింగిల్ విండో తీసుకు వచ్చినట్లు చెప్పిన మంత్రి

రూ.300 కోట్లతో 40 ఎకరాల విస్తీర్ణంలో పరిశ్రమను ఏర్పాటు చేయనున్న మోనిన్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటీఆర్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని గుంతపల్లిలో 40 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న మోనిన్ పరిశ్రమకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సంస్థ రూ.300 కోట్లతో 40 ఎకరాల విస్తీర్ణంలో పరిశ్రమ ఏర్పాటు చేయనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలు

వివరాలు 2లో..

# బీజేపీ కు గ్రోత్ లేదు.. కాంగ్రెస్ కు మతి లేదు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా పట్టణంలోని కిషన్ నగర్‌లో సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐఓసీ)ను ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.19 కోట్లతో నిర్మించిన ఐఓసీ భవనాన్ని ప్రజల సౌకర్యార్థం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ. 2. 80 లక్షలతో ఏసీబీ కార్యాలయం రూ. 5 లక్షలతో రామాలయం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 20 కోట్లు కేటాయించామని నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుంటే కాంగ్రెస్ హయాంలో ఏం సాధించలేని నాయకులు కల్లిబిల్లి మాటలు మాట్లాడుతూ కుళ్ళు కుంటున్నారని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 9 ఏళ్లలో చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే సతీష్ కుమార్ 5 ఏళ్లలో చేశాడన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 7 వేల 82 కోట్ల నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేశామని, సుమారు 2700 కోట్లతో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి 20 తరాలకు సాగునీరు,



త్రాగునీరు కొరత లేకుండా చేశామని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే టెంట్లకు స్టంట్‌లు చేయడం తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఏం సాధించలేక మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు మోడీ దగ్గర నుండి నిధులు తీసుకురావడం చేతకాక ముఖం చాటేసి బీజేపీ నాయకులను గల్లీలో, ఢిల్లీలో నిలదీస్తామని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ లాగా ఢిల్లీ రాజకీయాలు చేయడం కాదు గల్లీ ప్రజల మనోభావాలే మాకు శ్రీరామరక్ష అన్నారు. అభివృద్ధి లేని బీజేపీ, కాంగ్రెస్ మాతో పోటీకి సరి కదా గోటికి కూడా సరిపోరని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 2009 మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన అంశాలలో ఒక్కటైనా అమలు చేశారా అని పార్టీకి సవాల్ విసిరారు.

## మేం జోక్యం చేసుకోం..

### ఢిల్లీ ప్రభుత్వ బాణసంచా నిషేధంపై సుప్రీం క్లారిటీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): :రాజధాని నగరంలో బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాలు, పేల్చుడాన్ని నిషేధిస్తూ ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై జోక్యం చేసుకోవడా నికి సుప్రీంకోర్టు నిరాకరించింది. పటాకులు పేల్చేందుకు కోర్టు

వివరాలు 2లో..

# విద్యార్థులు కష్టపడి చదివి మట్టి రుణం తీర్చుకోవాలి






-జూలూరు గౌరీశంకర్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్

**అనంతగిరి, :**
దేశదేశాల చరిత్రను చదువుకుంటున్న పిల్లలు తమ ఊళ్ళ చరిత్రను కూడా తెలుసుకోవాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. మన వూరు, మన వూర్లో ఉన్న పలు చేతివృత్తుల వాళ్ళు, సంపద సృష్టికర్తలు, వాళ్ళందరి జీవనశైలిని అవగతం చేసుకోవడమే అసలైన జ్ఞానమని ఆయన చెప్పారు. తాను చదువుకున్నమండలకేంద్రమైన అనంతగిరి హైస్కూలును బుధవారం నాడు సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధ్యయనము మరియు సమాజంపై అవగాహన ఈ రెండు కలిసినప్పుడే పరిపూర్ణమైన జ్ఞానానికి మార్గం ఏర్పడుతుందన్నారు. పిల్లలు చదువులో, ఆటల్లో, పాటల్లో, కళలు, సంస్కృతిలో ముందుండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకుని ఈ మట్టి రుణం తీర్చుకోవాలన్నారు. మీ చుట్టూ ఉన్న అనంతగిరులు, ప్రకృతి అందాలు విద్యార్థులకు గొప్ప ఆరోగ్యసంపద అని ఆయన చెప్పారు. బాగా చదువుకోవాలి, జ్ఞానసాధన చేయాలి, ఉన్నత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన తెలిపారు. నిర్మాణానికిఈ సభకు హైస్కూలు హెడ్మాస్టరు భారతి అధ్యక్షత వహించగా, కేఆర్ఆర్ కళాశాల అధ్యాపకుడు, కీర్తి పురస్కార గ్రహీత వేముల వెంకటేశ్వర్లు, పి.ఇ.టి. కొండలు, రేణుక, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శాంతినగర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ పందిరి సుజాతను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**నిబద్ధతతో పని చేసిన ఉద్యోగుల సేవలను ప్రభుత్వం తప్పక గుర్తిస్తుంది**

**బంగారు తెలంగాణ సాధనలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి**

**అవార్డులు బాధ్యతలను పెంచుతాయి**

**ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి**



**అనంతగిరి :**
నిబద్ధతతో పని చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన అవార్డు గ్రహీతను అభినందిస్తూ మాట్లాడారు అవార్డులు బాధ్యతలను పెంచుతాయని గతంలో కంటే మరింత నిబద్ధతతో క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేయాలని కోరారు బంగారు తెలంగాణ సాధనలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ అఫ్జల్ నాయకులు బద్దం భద్ర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అన్న యాదిలో.. సంస్మరణ సభ విజయవంతం చేయాలి...

## అనంతగిరి మండల కోఆర్డినేటర్ గా రేపాకుల నరేష్ నియామకం...



**అనంతగిరి :**
అక్టోబర్ 1న ఉద్యమకారుల సమ్మేళనం గద్దర్ అన్న యాది లో సంస్మరణ సభకు తరలి రావాలి.ఉద్యమకారులు ఏకం కావాలి ఉద్యమకారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో మనుగడ గద్దర్ అన్న యాదిలో సభ కు యువత కదం తొక్కాలి.. ఓయు జేఏసి నాయకులు కందుల మధు, %చీవీ% శ్రీకాంత్ యాదవ్ ఓయూ ప్రెసిడెంట్ అక్టోబర్ 1న కోదాడ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగే గద్దర్ అన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. ఈ రోజు అనంతగిరి మండలం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో తెలంగాణ కోసం తొలి దశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ప్రజా సంఘాలు ఉద్యమకారులను గుర్తించే రాజకీయ పక్షాలు అక్టోబర్ 1న జరగబోయే గద్దర్ అన్నయ్య యాదిలో సభ లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ రేపాకుల నరేష్ మరియు బండి వెంకటేష్, సల్మాన్,బండి గోపి, నకిరేకంటి సందేశ్,పాలూరి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షునిగా జెర్రిపోతుల వీరయ్య గౌడ్ నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**అనంతగిరి, :**



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షునిగా మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన జెర్రిపోతుల వీరయ్య గౌడ్ నియమితులయ్యారు ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల అధ్యక్షునిగా ఎన్నికైన జెర్రిపోతుల వీరయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అనంతగిరి మండల అధ్యక్షునిగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి %దీఎవూా% రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేశ్ ,జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ అనంతగిరి మండలంలోని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి %దీఎవూా% బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

## ఆయుష్మాన్ భవ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ







**కోదాడ, :**
తెలంగాణ రాష్ట్రము లో ఆయుష్మాన్ భవ కార్యక్రమము ను భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆన్ లైన్ లో ప్రారంభించగా, కోదాడ ప్రభుత్వ వైద్యశాల లో మరియు అర్బన్ %ూఎజ% లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమం లో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ
ఈ సందర్భం వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ పథకం ద్వారా దేశంలో ఎక్కడైనా ప్రభుత్వ, ఆసుపత్రుల్లో ఒక్కో కుటుంబం సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు చికిత్స చేయించుకోవచ్చు అని, లబ్ధిదారులకు ఆరోగ్య సంరక్షణ సేవలను నగదు రహితంగా ఇది అందిస్తుందని తెలియచేశారు...
ఈ కార్యక్రమం లో వీరితో పాటు ప్రభుత్వ వైద్యశాల సుపరిడెండెంట్ Dr.నరసింహ , Dr. సురేష్ , UPHC Dr. విజయ్ , Dr. రాకేష్ , Dr.వైష్ణవి, Dr. సుమంజలి, నర్సింగ్ సూపరిడెండెంట్ మంగమ్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఢిల్లీ లీక్కర్ కేసులో కీలక పరిణామం, అప్రూవర్‌గా మారిన రామచంద్రపిళ్లై!

- మొదటి పేజి తరువాయి
మారినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు సీఆర్పీసీ సెక్షన్ 164 కింద ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. దర్యాప్తు సంస్థ ఆయన ఆస్తులను ఇటీవల అటాచ్ చేసింది. పిళ్లై గతంలోను అప్రూవర్‌గా మారి, ఆ తర్వాత మాటమార్చారు. ఈడీ తన వద్ద బలవంతంగా వాంగ్మూలం తీసుకుందని కోర్టుకు వెళ్లారు. ఆ వాంగ్మూలాలను వెనక్కి తీసుకున్నట్లు పిటిషన్ దాఖలు చేశారు. లిక్కర్ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై రామచంద్రపిళ్లైని ఈ ఏడాది మార్చిలో ఈడీ అరెస్ట్ చేసింది.

# చంద్రబాబుకు మద్దతుగా వేలాదిగా తరలి వచ్చిన ఐటీ ఉద్యోగులు.. విప్రో సర్కిల్ వద్ద ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి
బెయిల్ కూడా రాకుండా చేస్తున్నారని దుయ్యబ ట్టారు. చంద్రబాబు వల్లే తామంతా ఉన్నత జీవితాన్ని గడుపుతున్నామని, ఆయన మాత్రం జైల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిజన్ బ్యాచ్.. విజన్ బ్యాచ్ ను టార్గెట్ చేసిందని మండిపడ్డారు. బాబు గారిని వెంటనే విడుదల చేయాలి, ఐయాం విత్ సీబీఎన్ వంటి ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగన్ కు ఐటీ ఉద్యోగులు బుద్ధి చెపుతారని హెచ్చరించారు. మరోవైపు ఆ ప్రాంతానికి పోలీసులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. నిరసనకారులను అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు.

# రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి.. ఎన్నికల సమయంలో చూసుకోవచ్చు!

- మొదటి పేజి తరువాయి
ఎప్పుడూ ఉంటా యని, కానీ వాటిని ఎన్నికల సమయంలో చూసుకోవచ్చునని చెప్పారు. పరిశ్రమలు వచ్చినప్పుడు అందరూ సహకరించి నిరుద్యోగు లకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలన్నారు. తమ ప్రభుత్వం పరిశ్రమలకు సింగిల్ విండో తీసుకు వచ్చిందన్నారు. పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 400 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వారి వారి ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే సహకరించాలన్నారు. ఎవరు పరిశ్రమ పెట్టినా కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ మారిందన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు.

# జమ్మూలో ఉగ్రవాదుల ఘాతుకం.. ముగ్గురు అధికారులు మృతి

- మొదటి పేజి తరువాయి
అనంత్‌నాగ్ జిల్లాలోని కోకెర్‌నాగ్ తహసీల్ లోని గాడోల్ ప్రాంతంలో కాల్పులు జరిగాయని స్థానిక పోలీసు అధికారి తెలిపారు. లష్కరే తోయిబాకు చెందిన షాడో గ్రూప్ రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడి చేసినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ 7 నుంచి భారత ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు ఇద్దరు ఉగ్రవాదుల కదలికలను గుర్తించారు. అయితే సెప్టెంబర్ 12న భద్రతా దళాలు ఇద్దరు ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. ఇరు వర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమయ్యాడు. రెండో ఉగ్రవాదిని సెప్టెంబర్ 13న భద్రతా బలగాలు హతమార్చాయి.

# మేం జోక్యం చేసుకోం..

## ఢిల్లీ ప్రభుత్వ బాణసంచా నిషేధంపై సుప్రీం క్లారిటీ

- మొదటి పేజి తరువాయి
అనుమతించినప్పటికీ.. వాటిపై పూర్తి నిషేధం విధించినట్లు బీజేపీ లోక్‌సభ ఎంపీ మనోజ్ తివారీ.. న్యాయమూర్తులు ఏఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్‌లతో కూడిన ధర్మాసనానికి తెలిపారు.
'లేదు. మేము జోక్యం చేసుకోబోము. ప్రభుత్వం అక్కడ పటాకులను నిషేధించింది, అంటే సంపూర్ణ నిషేధం. ప్రజల ఆరోగ్యమే ముఖ్యం. మీరు పటాకులు కాల్చాలనుకుంటే, నిషేధం లేని రాష్ట్రాలకు వెళ్లండి" అని ధర్మాసనం న్యాయవాదికి తెలిపింది. న్యాయవాది తన క్లయింట్ ఎంపీ అయినందున తన నియోజకవర్గాలకు బాధ్యత వహిస్తారని, గ్రీన్ పటాకులు పేల్చడానికి కోర్టు అనుమతించిందని అన్నారు. "ప్రజలు పటాకులు పేల్చకూడదని మీరు అర్థం చేసుకోవాలి. ఎన్నికల తర్వాత విజయోత్సవాల సందర్భంగా మీరు కూడా పటాకులు పేల్చకూడదు. విజయాన్ని జరుపుకోవడానికి ఇతర మార్గాలు ఉన్నాయి" అని ఈశాన్య ఢిల్లీకి చెందిన ఎంపీ తివారీకి ధర్మాసనం తెలిపింది.
శీతాకాలంలో అధిక కాలుష్య స్థాయిలను ఎదుర్కోవడానికి, ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ దేశ రాజధానిలో బాణాసంచా తయారీ, అమ్మకాలు, పేల్చడంపై సమగ్ర నిషేధాన్ని సెప్టెంబర్ 11న ప్రకటించారు. ఆన్‌లైన్‌లో పటాకుల అమ్మకాలను నిషేధిస్తూ పండుగ సీజన్‌కు ముందుగా ఈ ప్రకటన జారీ చేశారు. అక్కడి ప్రభుత్వం గత రెండేళ్లుగా ఇదే విధమైన నిషేధం విధిస్తూ వస్తోంది. అయితే గతేడాది కొన్ని ప్రాంతాల్లో.. దీపావళి సంబరాల్లో ప్రజలు పటాకులు పేల్చినట్లు వార్తలు వచ్చాయి.

# కాంగ్రెస్ అంటేనే అవినీతి.. రాహుల్ గాంధీ అవుట్ డేటెడ్ లీడర్:



కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా అప్డేట్ కావడం లేదని.. ఆ పార్టీ ఇక మారదని విమర్శించారు. గాంధీ పరివార్ అంతా రేపో మాపో దిగిపోతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అవుట్ డేటెడ్ లీడర్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇవ్వడానికి ఇంకా పోడు భూములు ఎక్కడ ఉన్నాయని ఆమె ప్రశ్నించారు. అసలు ఏం చేస్తారో.. ఏం మాట్లాడుతారో కాంగ్రెస్ పార్టీ వాళ్లకే తెలియదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి అని.. ఆ పార్టీని దేశం ఎప్పుడో రిజెక్ట్ చేసిందని విమర్శించారు.

# అంగన్వాడీలకు అండగా కాంగ్రెస్

- పెద్దవంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ :**పెద్ద వంగర మండలకేంద్రం లో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలకై నిరవధిక సమ్మె చేసిన క్రమంలో వారి సమస్యలు తెలుసుకుని వారికి సంఘీభావంగా మద్దతు తెలిపిన మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, రంగు మురళి, జాటోత్ వెంకన్న,సత్యం, జగ్గా నాయక్, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలి

- ప్రభుత్వానికి ఎం సిపిఐ(యు) డిమాండ్
- సమ్మెకు మద్దతు తెలిపిన ఎం సిపిఐ (యు) నాయకులు



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న మూడవరోజు సమ్మెను ఎంసీపీఐ (యు )పార్టీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి చాలీచాలని జీతంతో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26,000 పెంచాలని, వారి ఉద్యోగానికి చట్టబద్ధత చేయాలని, అలాగే వీరికి పెన్షన్స్ ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఈఎస్ఐ కల్పించాలని, అంగన్వాడి టీచర్లు హెల్పర్లుగా పని చేస్తున్న వారిలో బడుగు బలహీన వర్గాలకు చెందినవారు, పేద ప్రజల పిల్లలకు సేవలందిస్తున్న, వీరి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్ల సమ్మెకు ఎంసిపిఐ (యు) పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి, అంగడి పుష్ప, దేవనూరి లక్ష్మి, పార్టీ నాయకులు డి నరసింహ, ఎండి సుల్తానా బేగం, ఎండి రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# బండ అంజయ్య కుటుంబానికి ఎక్స్ గ్రేసియా చెల్లించాలి: పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

- పరామర్శించిన భువనగిరి కాంగ్రెస్ నాయకులు, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



**శుభ తెలంగాణ :**వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన బండ అంజయ్య జంగమ్మ దంపతులకు విద్యుత్ షాక్ తో మరణించడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు వారి కుటుంబంలోని పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలని భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ వైరు తెగి వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన బండ అంజయ్య జంగమ్మ దంపతులకు విద్యుత్ షాక్ తగలడం వల్ల ఈ ఘటన జరిగిందని ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాన్ని ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారుల అలసత్వం పర్యవేక్షణ లోపించడంతో వ్యవసాయ పొలంలో విద్యుత్ వైరు తెగిపోవడం వల్ల ఈ ఘటన జరిగిందని వెంటనే ప్రభుత్వం సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుచున్నాము అదేవిధంగా రామన్నపేట సిఐ మోతి రామ్ తో మాట్లాడి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ వారిని పరామర్శించి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు

# ఇష్టం లేని పెళ్లితో యువతి బలవన్మరణం




**శుభ తెలంగాణ :**ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని చౌటకూరు గ్రామానికి చెందిన ఎల్లయాల విజయ కూతురు అయినటువంటి ఎల్లయాల రుక్మిణీ స్థానికంగా గ్రామంలో నివాసం ఉంటున్నారు.రుక్మిణీ కి కొన్యాల గ్రామానికి చెందిన విజయ ఆడబిడ్డ కొడుకు అనిల్ తో చిన్నప్పుడే పెళ్లి చేయాలని అనుకున్నారు.అదే విషయం రుక్మిణికి ఒక సంవత్సరం క్రితం అడగగా అనిల్ తో పెళ్లి ఇష్టం లేదని తెలిపింది.అనిల్ తల్లిదండ్రులు మంగళవారం రోజు చౌటకూర్ రుక్మిణీ ఇంటికి వచ్చి అనిల్ నీ పెళ్లి చేసుకుంటావా అడిగినారు,అందుకు రుక్మిణీ ఇప్పుడే పెళ్లి చేసుకోను అనిల్ తో నాకు పెళ్ళి ఇష్టం లేదని తెలిపి వెంటనే ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఇంటి పై కప్పు రేకులకు గల పైపులకు తన చున్నితో ఉరివేసుకొని రుక్మిణీ చనిపోయింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# స్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

**శుభ తెలంగాణ :**హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్పెట్ గ్రామం లో రూ. 98 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే స్మశానవాటిక అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.



ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో మంత్రివర్యులు కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా హాఫీజ్పెట్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని ,ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,స్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. స్మశాన వాటికలలో అన్ని రకాల సకల సదుపాయాలతో,అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దుతామని, ఈ స్మశాన వాటికలో అంత్యక్రియల ఫ్లాట్ ఫారం, అడ్మినిస్ట్రేషన్ భవనం,అంతర్గత రోడ్లు,టాయిలెట్లు,వాటర్ ఫౌంటైన్,స్నానాల గదులు, మనిషి జీవిత చరిత్ర సైకిల్ మనిషి పుట్టుక నుండి మరణించే వరకు తెలిపే జీవిత చక్రం ను చిత్రాల తో కూడిన గోడను మరియు సమాశం వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం కలిపించే విధంగా మొక్కలు నాటడం జరిగినది అని,పర్యావరణ హితం తో నిర్మించడం జరుగుతుంది అని, మనిషి మరణాంతరం చివరి దశలో అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల వసతుల కలిపించాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు .

నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బలింగ్ గౌతమ్ గౌడ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,వార్డ్ సభ్యులు కనకమామిడి వెంకటేష్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,బిసి సెల్ అధ్యక్షులు కనకమామిడి నరేందర్ గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ సాదిక్,డివిజన్ నాయకులు దాత్రి గౌడ్, శంకర్ యాదవ్,కృష్ణ ముదిరాజ్,శేఖర్ గౌడ్,రామకృష్ణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,కృష్ణ యాదవ్,భిమయ్య,సాయి కుమార్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,రవి ముదిరాజ్,కుమ్మరి వెంకటేష్,నరహరి,మహేష్,భాస్కర్,అశోక్,బాబు,పాండు ముదిరాజ్,దేవా,దిలీప్ ముదిరాజ్,సుధాకర్,పద్మ రావు,విక్కీ,జితేందర్,భిక్షపతి,సంజు,ప్రజయ్ నాయుడు,శ్రీనివాస్ రెడ్డి,రాధాకృష్ణ,మన్నే వెంకటేష్,శ్రీశైలం,జామీర్,నదీమ్,చిన్న,ముజీబ్,హాఫీజ్ పెట్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు షేబన,కాటునమ్మ,పర్వీన్,శిరీష తదితరులు పాల్గొన్నారు..

# యువత విద్య మరియు క్రీడారంగంలో రాణించాలి

- పంజాల రామాంజనేయులు గౌడ్
- హాజరైన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్



**శుభ తెలంగాణ :**భువనగిరి వసుంధర ఫంక్షన్ హాల్లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో %ూ ా చీ ా% కాలేజీలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన రాజీవ్ గాంధీ క్రికెట్ టోర్నమెంట్ విజేతలు అయినవారికి బహుమతులు అందజేయడానికి విచ్చేసిన బల్మూర్ వెంకట్ భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ యువత మొత్తం తప్పుడు దారుల్లో పోతుంది కావున పూర్తిగా యువతని మొత్తం కీరారంగంలో రాణించాలని, రానున్న రోజుల్లో యువత మొత్తం విద్యారంగం మరియు క్రీడారంగంలో రాణించాలని మనసారా కోరుకుంటూ అదేవిధంగా యువతకు విద్యారంగంలో గాని క్రీడారంగంలో గాని మీకు సహకరిస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రమోద్ కుమార్ మరియు బర్రె జహంగీర్ . కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ . ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్. ఓ బి సి జిల్లా అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్ బీబీనగర్ పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్. బీబీనగర్ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, వీరపాక నరసింహ,జిట్ట మల్లారెడ్డి, శ్రీధర్ గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు



**శుభ తెలంగాణ :**ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని, రాయిపల్లి, బొగ్గులపల్లి, నాగ్వర్,గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ విడి బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి చూసి పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కాండు వలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి టిఆర్ఎస్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతో కాంగ్రెస్ పార్టీని వీడి వివిధ గ్రామాల వార్డ్ మెంబర్, మాజీ సర్పంచులు, మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ విడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కంజమల్బార్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, మండల యూత్ అధ్యక్షులు అంజి, వివిధ గ్రామాల ఎంపిటిసిలు,సర్పంచ్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# బీఆర్ఎస్ లో భారీగా చేరికలు

**శుభ తెలంగాణ :** సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. బుధువారం తడ్కల్ మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్, పార్టీకి చెందిన 100మంది ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో గ్రామ వార్డ్ సభ్యులు యేసు,కార్యకర్తలు సుభాష్, హన్మండ్లు,మొండి సాయిలు,జైపాల్, లాలయ్య,దాసరి సాయిలు,ఎర్ర భూమయ్య,పెద్ద సాయిలు,అశోక్, మారుతి,శ్రీను,యేసయ్య,విఠల్, విట్టవ్వ,గుండమ్మ,గంగమ్మ,బషవ్వ,సోని,శోబవ్వ,బాలవ్వ,శాంతవ్వ, సంతోషవ్వ,శోబవ్వ,లక్ష్మి మరియు వారి కుటుంబాల వారు 100 మంది చేరినారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు. దేశంలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ప్రజలకు అండగా ఉండే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు,స్థానిక ఎంపీటీసీ అంబాజి,మండల పార్టీ ఉపాధ్యక్షులు దత్తు రావు,పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి- డీపీఎంఓ వనాకర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**చాప కింద నీరులా విస్తరిస్తున్న కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డి అన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురికి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 35 మందికి పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. బాధితులకు బహుళ ఔషధ చికిత్స మందులు అందజేశారు.

ఈ సందర్భంగా వనాకర్ రెడ్డి మాట్లాడుతూ....

ఇంటింటి సర్వేలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని కోరారు.

ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించి శాశ్వత లోపాలు, అంగవైకల్య బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా ప్రారంభమైన వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేలో వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. తొలి దశలోనే చికిత్స అందించడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చున్నారు. కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించి వ్యాధి రహిత డివిజన్ గా తొర్రూరును తీర్చిదిద్దాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు మానస, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

**మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు**



**శుభ తెలంగాణ :** నైజాం క్రూరత్వాన్ని, దొరల భూస్వాముల నిరంకుశత్వాన్ని, ఆగడాలని ఎదిరించిన పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరించి, మతం రంగు పూయడం సిగ్గుమాలిన చర్యని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను, వీరుల త్యాగాలను నేటి తరానికి తెలియచేయాలని ఉద్దేశంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి 17 వరకు సిపిఐ జెండా ఆవిష్కరణలు, జాతాలు, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించే కార్యక్రమాన్ని సిపిఐ చేపట్టిందన్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు స్మారక స్థూపానికి, వింజమూరు గ్రామంలో ఆరెకంటి రాములు, ఆరెకంటి మైసయ్య, యాచారం రామస్వామి స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి, 3000 గ్రామాలను నిజం కబంధహస్తాల నుండి విడిపించడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ వీరులు నాలుగున్నర వేల మంది నెలకొరిగారన్నారు. రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మక్దుం మోహినుద్దీన్ ఆధ్వర్యంలో సాగిన సాయుధ పోరాట చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. నైజాం ప్రభువు ముస్లిం అయినప్పటికీ ఆయన కింద పనిచేసే దొరలు, పెత్తందారులు, భూస్వాములు, రజాకార్లు హిందువులే అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఈ పోరాటం మతానికి సంబంధం లేని విషయమన్నారు. మతోన్మాదులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు పూలమటం వారి దుర్మార్గమైన చర్యకు నిదర్శనమన్నారు. . అమరుల స్తూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆశయ సాధనల ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరమణ, సిపిఐ చింతపల్లి, డిండి మండల కార్యదర్శులు పోలే వెంకటయ్య, కనకాచారి కానాపురం సర్పంచ్ విజయేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, ఏఐటియుసి నాయకులు వెంకటేశ్వర్లు, శేఖరాచారి ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు

## అంగన్ వాడీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చాలి,

**బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పెదగాని సోమయ్య**





**శుభ తెలంగాణ :** అంగన్ వాడీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాలి అని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పెదగాని సోమయ్య డిమాండ్ చేశారు. బిజెపి ఆధ్వర్యం లో ఈ రోజు తొర్రూర్ లో స్థానిక గెస్ట్ హౌస్ వద్ద అంగన్ వాడీ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీ భావం తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,రాష్ట్రం లో కెసిఆర్ పాలన లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని తెలిపారు. గత కొద్ది రోజులు గా అంగన్ వాడీ ఉద్యోగులు తమ సమస్యల పై సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వారి ఉద్యమాన్ని పక్క దారి పట్టించే విధం గా వ్యవహరిస్తూ మొండి పట్టుదల కు పోతోందని ఇది సరియైనది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి,సమస్యలు,పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీ ఉద్యోగులు చట్ట బద్ధం గా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని బెదిరింపుల కు గురి చేయడం,సూపర్ వైజర్ లో ద్వార అంగన్ వాడీ సెంటర్ లో తాళాలు పగులగొట్టించడం వంటి,ఉద్యోగాలు తీసెస్తామంటూ బెదిరింపుల కు గురి చేయడం వారి హక్కుల ను కాల రాయడమేనని అని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె కు బిజెపి సంపూర్ణ మద్దతు ఉంటుందని,వారి కోర్కెలు తీర్చే విధం గా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు పోరాటం చేస్తామని,తెలిపారు. కార్యక్రమం లో బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు సమ్మె కొనసాగించిన అంగన్వాడీ టీచర్లు.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** అంగన్వాడీ టీచర్లు,ఆయాలు నిరవధిక సమ్మె చేపట్టి నేటికీ 3వ రోజుకు చేరుకుంది. ప్రాజెక్టు అధ్యక్షులు తిరుపతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అంగన్వాడి టీచర్లకు ఆయాలకు శుభవార్త గా కొన్ని రకాల బెనిఫిట్స్ చెప్పడంతో అంగన్వాడి టీచర్లు, ఆయాలు వాటిని తిరస్కరించి యధావిధిగా సమ్మెను కొనసాగిస్తామని బతికి ఉండంగా రాని రూపాలు చనిపోయిన తర్వాత వస్తే ఏంది రాకుంటే ఏంది మా భవిష్యత్తు మా కుటుంబ భవిష్యత్తు చూసుకుంటూ ప్రభుత్వానికి సేవ చేయడమే తప్ప మాకు ఒరిగిందేమీ లేదని మా డిమాండ్స్ ను నెరవేర్చే అంతవరకు దేనికైనా సిద్ధమేనని తిరుపతమ్మ నిరవదిక సమ్మెలో అన్నారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ, కార్యదర్శి రఫియా బేగం, కోశాధికారి స్వరూప, లలిత, పారిజాతం, రజిని పాల్గొన్నారు.

## ఘనంగా లాల్ నాయక్ జన్మదిన వేడుకలు

**గొడుగు శ్రీనివాస్ యాదవ్**




**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ గారి జన్మదిన వేడుకలను చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అదేవిధంగా మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు మరియు సిబ్బంది సమ్మెకు మద్దతిచ్చిన లాలు నాయక్ అనంతరం నిర్వహిస్తున్న సిబ్బందికి అన్నదాన అక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా లాలు నాయక్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు నిర్వహిస్తున్న సమ్మె న్యాయబద్ధమైన సమ్మే అని మీకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ మద్దతిస్తుందని అదేవిధంగా మీ యొక్క సమస్యలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు ఈ ప్రభుత్వం మీ సమస్యను పరిష్కరించాలని ఎడల రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని రాగానే మీకు కనీస వేతనాలు మీయొక్క డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు మీరు రానున్న రోజులలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో లాలు నాయక్ ,దావ శీను, రమణ రావు ,కుక్కడపు రామకృష్ణ ,సముద్రాల నగేష్, బోలుసని సత్యనారాయణ , బాల్ జంగయ్య, రొక్కం మహేందర్ రెడ్డి, కిరణ్ ముదిరాజ్ ,సంతోష్ నాయక్, గుండ్లపల్లి లక్ష్మణ్ ,పగిళ్ల సాగర్, తదితరులు పాల్గొన్నారు

## పురగమనం చేస్తున్న గానుగ నూనె



- మండలంలో గానుగ నూనె తయారీ కేంద్రం ప్రారంభం
- గానుగ నూనె వైపు మ్నొగ్గు చూపుతున్న ప్రజలు
- ఆరోగ్య ప్రధాయినిగా సాంప్రదాయ వంట నూనె

**ఇబ్రహింపట్నం శుభ తెలంగాణ :** ఎద్దు గానుగ నూనె ఎంతో శ్రేష్ఠమైనది. పూర్వం గ్రామాల్లో గానుగల ద్వారానే నూనెలు తయారు చేసేవారు. యాంత్రీకరణ వల్ల ఈ వ్యవస్థ కనుమరుగైంది. సామాజిక సేవతో పాటు మంచి ఉద్దేశంతో బుదవారం యాచారం మండల కేంద్రం లో గానుగ నూనె తయారీ ప్రారంబోత్సవం లో యాచారం మండలం ఎం పి పి కొప్పు సుకన్య భాష , జెడ్పీటీసీ చిన్నోల జంగమ్మ యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఇప్పుడంతా ఉరుకులు పరుగుల జీవితం, తీరికలేని పనులతో కాలంతో పరుగెత్తాల్సి వస్తోంది,అని దీంతో అనేక అనారోగ్య సమస్యలు మనల్ని వేధిస్తున్నాయని దీనికి తోడు కొత్త వైరస్‌లు,వేరియంట్లు అంటూ రోజుకో జబ్బు పుట్టుకొస్తోంది అని,ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఏ ఆహారం వండాలన్నా నూనె వాడడం తప్పనిసరి,తినే ఆహారం రుచిగా ఉండాలంటే వంట నూనె మంచిదై ఉండాలి అని అన్నారు. దీంతో కల్తీ ఆహారానికి దూరంగా ఉంటూ పాత పద్ధతిలో ఆహార పదార్థాలు తయారు చేసుకోవాటనికి ప్రజలు మ్నొగ్గు చూపుతున్నారని,ఆరోగ్యంపై దృష్టి సారించి గానుగ నూనె రుచి చూస్తున్నారు అని అన్నారు. ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరుగుతున్నకొద్దీ రసాయనాలు వాడకుండా తయారు చేసే కట్టె గానుగ వంట నూనెలకు తిరిగి ఆదరణ పెరుగుతోంది అని అన్నారు. ఈ సందర్బంగా గానుగ నూనె ఫ్యాక్టరీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి గుర్రం విజయ లక్ష్మి నరేష్ మాట్లాడుతు ప్రస్తుతం మార్కెట్లో దొరికే రిఫైన్డ్ నూనెల వినియోగంపై రకరకాల వాదనలు నెలకొన్న నేపథ్యంలో క్రమేపీ అందరి దృష్టి గానుగ నూనెల పైకి మళు ్లతోంది. మారుతున్న జీవనశైలీలో రిఫైన్డ్ చేసిన ప్లాస్టిక్ కవర్లలో లభించే నూనెలు వచ్చి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి,తినే నూనె లో పోషకాలు తగ్గడంతో ప్రజలు వ్యాధుల బారిన పడాల్సీవస్తోంది. దీంతో మళ్లీ పాతపద్దతులలో చెక్క గానుగ నూనెలను ఉపయోగించేంధుకు ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారు అన్నారు. పల్లీలు,నువ్వులు,కొబ్బరి, ప్రొద్దుతిరుగుడు,కుసుమ లాంటి వాటితో సంప్రదాయ పద్ధతి ద్వారా నూనెను తయారు చేస్తున్నామని,గానుగ నూనెలను తక్కువ ఉష్ణోగ్రతల వద్ద తయారు చెయ్యడం వల్ల అందుకే వాటికి చక్కటి రుచి,సువాసన లతో పాటుగా పోషకాలు చెక్కు చెదరకుండా ఉంటాయని,సహజంగా నూనె గింజల లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు,విటమిన్లు-ఈ, ఒమేగా-3,ఒమేగ-6, ఫ్యాటియాసిడ్లు,బయోఫైనాడ్లు మొదలగునవి గానుగ నూనెల్లో పుష్కలంగా ఉంటాయి అని,అందువల్ల గానుగ నూనె వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. కావున కల్తీనూనె అనేది ఏవిధంగా ఉంటుందో మనం అర్ధం చేసుకోవచ్చు,మావద్ద పల్లి నూనె,కొబ్బరినూనె,నువ్వుల నూనె,బద్దంనూనె,కుసుమ నూనెలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అందుకే అందరికీ అందుబాటులో తెచ్చేందుకు యాచారం లో గానుగ నూనె తయారి సంస్థను నెలకొల్పమన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచులు,ఎం పి టి సి లు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ పాటిల్ గారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**రాయికోడ్ శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని సింగీతం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ పాటిల్ గారి సోదరుడు, మారుతిపాటిల్, గత కొన్ని రోజుల క్రితం అనరోగ్యం కారణంగా మరణించారు, విషయం తెలుసుకొన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి కాసేపు మౌనం పాటించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసవరాజు పాటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్, జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, గ్రామ సర్పంచ్ సంతోష్ పాటిల్, వారం వైస్ ప్రెసిడెంట్ తుకారం,ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, మాజీడీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన పాటిల్, యూత్ ప్రెసిడెంట్ అంజి, వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టెట్ ఎగ్జామ్స్ సెంటర్లను పరిశీలించిన కమిషనర్.......



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని టెట్ ఎక్సమ్ సెంటర్లను మున్సిపల్ కమిషనర్ సరస్వతి బుధవారం టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు శానిటేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 15వ తారీఖున జరిగే టెట్ ఎక్సమ్ తొర్రూర్ నందు రెండు సెంటర్లలో ఎగ్జామ్ నిర్వహణ జరుగుతుందని కావున టెట్ రాసే అభ్యర్థులు అందరూ తమకు కేటాయించిన సెంటర్ల యందు హాజరు కావాలన్నారు. శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెంటర్ యందు . అభ్యర్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు.. కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి హెల్త్ అసిస్టెంట్ రాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వ దృష్టి

**ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవ్ పథకాన్ని ప్రవేశపెట్టగా వర్చువల్ పద్ధతిలో జరిగిన కార్యక్రమాన్ని బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది తిలకించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ.... సీఎం చంద్రశేఖర్‌రావు మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మక ఆరోగ్య పథకాలు, వినూత్న కార్యక్రమాలు, మానవీయ పథకాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయన్నారు. క్షేత్రస్థాయిలో పల్లె దవాఖానలు, సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీలు ఉత్తమ సేవలు అందించి రోగాలు ముదరకముందే చికిత్స అందిస్తుండగా.. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటుతో స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకంలో తెలంగాణ రాష్ట్రం చేరిందన్నారు.

కొన్ని కేసులు ఆరోగ్య శ్రీలో కవర్ కానివి%ా% ఆయుష్మాన్ భారత్ కింద కవర్ అయ్యాయన్నారు. విస్తృత ప్రయోజనాల రీత్యా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ కలిపి అమలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఆయుష్మాన్ భారత్ కింద రాని కేసులకు అయ్యే మొత్తాన్ని కలిపి అమలు చేసేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మీరాజ్, డాక్టర్ మానస, ఆయుర్వేద వైద్యాధికారి నిరంజనీ జకోటియా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


## కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్డి సెకండ్ లిస్ట్ పెట్టాలి

- అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్
- దీక్ష చేస్తున్న విద్యార్థి సంఘం నేతలు ఉద్దేశించి మాట్లాడుతున్న,నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** బుధవారం రోజు కాకతీయ యూనివర్సిటీ వరంగల్ గత ఎనిమిది రోజుల నుంచి చేస్తున్న నీలే నిరాహార దీక్షలకు 8వ రోజు దీక్షను ఉద్దేశించి మాట్లాడిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ పిహెచ్డి ఇంటర్వ్యూలో జరిగిన అవకతవకలను వెంటనే విచారణ చేపట్టి న్యాయమైన విద్యార్థులకు మాత్రమే పిహెచ్డి కేటగిరి రెండు సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, రిటైర్ ప్రొఫెసర్ వెంకటనారాయణ, గాదె దయాకర్,తెలంగాణ అడ్వైజర్ కమిటీ మెంబర్ ఆంజనేయులు, యాకుబ్ పాషా, ఎన్ ఎస్ వి ఐ కార్తీక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు జామృతి, కాజీపేట బిక్షపతి, హసన్పర్తి ఉదయ్ కుమార్, శివకుమార్, రవికుమార్,కాయిత నాగరాజు, శివకుమార్,ఈ కార్యక్రమంలో వివిధ జేఏసీ నాయకులు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు, పాల్గొన్నారు,

## ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో బండి రమేష్ కు పురస్కార అవార్డును జ్ఞాపికను అందజేసిన ఎన్టీఆర్ అసోసియేషన్



**శుభ తెలంగాణ :**తెలుగు ప్రజల ఆరాధ్యదైవం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని బిఆర్ క్యాంప్ ఆఫీసులో పురస్కార అవార్డును బి ఆర్ఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీ బండి రమేష్ కు జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి అని ఈ సందర్భంగా కొని ఆడారు అదేవిధంగా ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఒక్క అన్న గారికే దక్కుతుందని తెలిపారు. అటు సినీ రంగంలో గానీ రాజకీయ రంగంలో గానీ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాకర్ల అరుణ,రమేష్, మల్లికార్జున్ శర్మ,కృష్ణ గౌడ్,సిల్వర్ మనీష్,రవీందర్ రావ్,బాలరాజు, శేఖర్ గౌడ్, దేవేందర్ రావు, ఉమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై భార్యాభర్తలు మృతి

● నాగారం గ్రామంలో విషాదఛాయలు



**వలిగొండ శుభ తెలంగాణ :** విద్యుత్ ఘతానికి గురై భార్యాభర్తలు మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన బండ అంజయ్య (50), బండ జంగమ్మ (45) ఇద్దరూ భార్యాభర్తలు, రోజువారీ పనులలో భాగంగా వ్యవసాయ భావి వద్ద గడ్డి కోసే క్రమంలో పొలంలో పడి ఉన్న వైరును గమనించక విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతదేహాలను రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి వలిగొండ ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు

## మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్




**శుభ తెలంగాణ :**గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలని ప్రతిష్టించేలా ప్రజలను ప్రోత్సహించడానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రంగారెడ్డి జిల్లా పర్యావరణ ఇంజనీర్ తో కలిసి కలెక్టర్ కార్యాలయ ఉద్యోగస్తులు కు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి, పిఓపి విగ్రహాలను ప్రతిష్టలను తగ్గించాలని తద్వారా జల వనరులు చెరువులు కాలుష్యం కాకుండా నివారించాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాలుష్య నిరంతర మండలి ప్రాంతీయ పర్యావరణ ఇంజనీర్ వెంకట నర్సు మరియు కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుక్కలు అడ్డు రావడంతో పల్టీ కొట్టిన కారు.



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ నుండి గూడూరు మీదుగా నర్సంపేటకు వెళ్తున్న కొణిదల సంజయ్ భూపతి పేట గ్రామానికి చేరుకోగా రోడ్డుపైనే కుక్కలు అడ్డు రావడంతో ఎటు వెళ్ళాలో తెలియక వెంటనే కారును ఆపి ప్రయత్నంలో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణించే వెంకన్న సంజయ్ లకు స్వల్ప గాయాల కావడం వల్ల ప్రాణాలతో బయటపడటంతో గ్రామస్తులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వారి ఇరువురి గాయాలకు ప్రథమ చికిత్స చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రమాద సంఘటన గురించి తెలియపరచడం జరిగింది.

# కోడూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసిన త్రిష దామోదర్

**పుల్కల్ శుభ తెలంగాణ :**మండల పరిధిలోని కోడూరు గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిష దామోదర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని గడప గడపకి తిరుగుతూ కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ ప్రస్తుత పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆమె బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.కాంగ్రెస్ తన తండ్రి హయాంలో సింగూర్ జలాలు సాగుకు కెనాల్ కాల్వలు తెచ్చారని ప్రతి రెండు గ్రామాలకు కరెంట్ సబ్స్టేషన్లు ఏర్పాటు చేశారని ఈ ప్రాంతానికి జెఎంటియు కలశాలు తెచ్చి ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారనీ ప్రతి గ్రామంలో దామోదర హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే కనబడుతున్నాయని ఎక్కడ కూడా కెసిఆర్ డబుల్ బెడ్రూం ఇల్లు కనబడటం లేదని ఆమె ఎద్దేవా చేశారు.రెండు నెలల్లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆమె గ్రామ ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దుర్గరెడ్డి,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, లక్ష్మారెడ్డి,గోవర్దన్, తలారి అంజయ్య,మల్లారెడ్డి,పడమటి యాదగిరి,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్,యువనాయకులు నగేష్,సాజిద్,ప్రభు,భవిని ప్రసాద్, ఫిరోజ్,అమీర్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపేట్ ఏరియాలో ఇంటి దొంగలను పట్టుకున్న సిసిఎస్ మేడ్చల్ మరియు దుండిగల్ పోలీసులు



**శుభ తెలంగాణ :**సిసిఎస్ మేడ్చల్ మరియు దుండిగల్ పోలీసులు దుండిగల్ పోలీస్ స్టేషన్లోని మల్లంపేట్ ఏరియాలో ఇంటి దొంగలను పట్టుకొని నిందితుల నుండి కేసు సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

మేడ్చల్ మండలం సీసీఎస్ మేడ్చల్లో నిర్దిష్ట సమాచారం మేరకు దుండిగల్ పోలీస్స్టేషన్తో పాటు (02) ఇంటి దొంగలు, 1. ఏ1 పందిరి స్వామి ఏ2 రహీమా బేగం, 1) బంగారం, 2) వెండి 3) ద్విచక్ర వాహనాలు 4) వైర్ కట్టలు స్వాధీనం చేసుకున్నారు. 5) ల్యాప్టాప్లు మరియు 6) శానిటరీ ట్యాప్లు అన్నీ దాదాపు రూ. 9,60,000/-

**నిందితులు వివరాలు**

%ూ%1 పందిరి స్వామి , %ూ%2 రహీమా బేగం

ఒప్పుకున్న కేసులు ప్రమేయం: (13 కేసులు)

1. దుండిగల్ పోలీస్ స్టేషన్: 07
2. సూరారం పోలీస్ స్టేషన్: 02,
3. బాచుపల్లి పోలీస్ స్టేషన్: 03
4. %×ఆూ% బొల్లారం పోలీస్ స్టేషన్బీ 01

నిందితుడి ప్రొఫైల్ (24 కేసులు) నిందితుడు అల్ పానిద్రి స్వామి పాత నేరస్థుడు, అతను ఈ క్రింది విధంగా మునుపటి కేసులలో పాల్గొన్నాడు.

1. నిజామాబాద్ పోలీస్ స్టేషన్?17 కేసులు
2. జీడిమెట్ల పోలీస్ స్టేషన్? 04 కేసులు
3. దుండిగల్ పోలీస్ స్టేషన్? 03 కేసులు

నిందితుడు అల్ 2023 జూలై నెలలో జైలు నుంచి బయటకు వచ్చి అక్కడే ఉన్నాడు అతని జీవనోపాధి కోసం ఏమీ చేయకుండా నిందితుడు ఏ2తో పాటు అతని ఇంట్లో. అతను అన్ని రకాల చెడు అలవాట్లకు బానిస అయ్యాడు మరియు అతనికి తగినంత లేదు అతని విలాసవంతమైన అవసరాలను తీర్చడానికి డబ్బు. పథకం ప్రకారం ఏదైనా చోరీకి పాల్పడాలని పథకం పన్నిన అతడు బాచుపల్లి, ఐడీఏ బొల్లారం, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బంగారం, వెండి, ల్యాప్టాప్లు, ఫోన్, శానిటరీ ట్యాప్లను చోరీకి పాల్పడ్డాడు. అతని ఇంటికి మరియు అతను దొంగిలించబడిన వస్తువులను పారవేయడం కోసం నిందితుడు %ూ%2కి అప్పగించాడు.

**నిందితుల భయాందోళన:**

13.09.2023న దుండిగల్ పోలీసులు మల్లంపేట్ గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు దొంగిలించిన బైక్పై వచ్చారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించినా వారు అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. అయితే నిందితులను పట్టుకున్న పోలీసులు వారి వద్ద ఉన్న బైక్, బంగారం, వెండి వస్తువులపై ఆరా తీయగా, వారు ఆస్తికి సంబంధించిన సమాచారం ఇవ్వలేదు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నించగా పై నేరాలను స్వచ్ఛందంగా అంగీకరించారు. అతని వద్ద ఉన్న బంగారం, వెండి వస్తువులు, బైక్ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అతని నివాసంలో మిగిలిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**వివరాలు: (మొత్తం విలువ రూ. 9,60,000/-)**

1. బంగారం: 80.2 గ్రాములు
2. సిల్వర్: 359.5. గ్రాములు
3. బైక్లు: 04
4. ల్యాప్టాప్లు: 04
5. స్పీకర్లు: 06
6. శానిటరీ ట్యాప్లు: 85
7. వైర్ కట్టలు- 07

మేడ్చల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో పై అరెస్టులు జరిగాయి డి సి పి మేడ్చల్ జోన్, అడిషనల్ డిసిపి సిసిఎస్ మేడ్చల్ జోన్, అసిస్టెంట్ కమీషనర్ పోలీస్ మేడ్చల్ డివిజన్, సీసీఎస్ మేడ్చల్ జోన్ ఏసీపీ. ఎస్ హెచ్ ఓ ద్వారా పని మేడ్చల్ మండలం దుండిగల్, సీసీఎస్ మేడ్చల్ మండల డీఐ దుండిగల్ మరియు దుండిగల్ పీఎస్, సీసీఎస్ మేడ్చల్ మండలాల సిబ్బంది ఎంతో అభినందనీయమన్నారు.

డి వ్కె. కమిషనర్ ఆఫ్ పోలీస్, మేడ్చల్ జోన్, సైబరాబాద్.

## టీబి మిత్ర అవార్డు అందుకున్న హెల్త్ సూపర్వైజర్ సువర్ణ కుమారి

● హర్షం వ్యక్తం చేసిన వైద్య సిబ్బంది



**శుభ తెలంగాణ :**మానవసేవే మాధవసేవ అనే నానుడిని నిజం చేస్తూ టీబీ వ్యాధితో బాధపడుతున్న క్షయ వ్యాధిగ్రస్తులకి న్యూట్రిషన్ కిట్లను అందజేసినందుకుగాను, వారికి ఏ పౌష్టికాహారం అవసరమో సరియైన సమయంలో అందించి నందుకు వలిగొండ మండల పి హెచ్ సి లోని హెల్త్ సూపర్వైజర్ సువర్ణ కుమారి యొక్క సేవలను గుర్తించి ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ టీబీ మిత్ర అవార్డును భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్, డి ఎం హెచ్ ఓ మల్లికార్జునరావు, డాక్టర్ పాపారావు డాక్టర్ వినోద్ డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడదాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్**

**వలిగొండ శుభ తెలంగాణ :**కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెండవ రోజు కొనసాగిన సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో నిరుద్యోగం లేకుండా ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ఉద్యోగాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఉన్న ఉద్యోగాలను తొలగించే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు మరొకవైపు తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి రెండోసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తమ పార్టీ నుండి పథకాలను ఇచ్చినట్టుగా వ్యవహరిస్తుందని ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు దళిత బందును టిఆర్ఎస్ కార్యకర్తల బందుగా మార్చొద్దని అర్హులైన పేదలైన ప్రతి దళిత కుటుంబానికి రాజకీయాలతో సంబంధం లేకుండా ఎంపిక జరగాలని అది కూడా గ్రామ సభల ద్వారా జరగాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించడంలో వైఫల్యం చెంది తమ కార్యకర్తలకు ఇవ్వాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ శిక్షణ తరగతుల్లో రెండు రోజులపాటు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను పార్టీ కర్తవ్యాలను బోధించారు ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్కూరి రామచందర్ కూర శ్రీనివాస్ తుర్కపల్లి సురేందర్ మెరుగు వెంకటేశం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు పార్టీ




క్లాసులకు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన కందడి సత్తిరెడ్డి పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి బుగ్గ చంద్రమౌళి మొగిలిపాక గోపాల్ కర్ణకంటి యాదయ్య కల్కూరి ముత్యాలు కవిడే సురేష్ దుబ్బ లింగం వివిధ శాఖల కార్యదర్శులు ప్రజా సంఘాల మండల నాయకులు దొడ్డి బిక్షపతి వెల్మకన్నె బాలరాజు సిర్పంగి శ్రీరాములు బొడ్డుపల్లి బిక్షపతి గుండెపురి నరసింహ వేముల నాగరాజు,రాధారపు మల్లేశం,దేశపాక రవి, వేముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ డేరంగుల జంగయ్య కు ఘన సన్మానం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**యాచారం మండల పరిధిలోని మల్కీ జ్ గూడ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ డేరంగుల జంగయ్య కు బుధవారం పలువురు ఘన సన్మానం చేశారు. రాచకొండ పోలీస్ సొసైటీ డైరెక్టర్గా జంగయ్య ఎన్నిక కావడంతో పలువురి నుంచి పలువురి అభినందించాలి. ఆయనను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జంగయ్య మాట్లాడుతూ పోలీస్ కుటుంబాల సంక్షేమానికి తాను నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురి ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కుట్రపూరితం

- ఖమ్మం గాంధీ చౌక్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ఖమ్మం శుభ తెలంగాణ :**తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ తెదేపా శ్రేణులు బుధవారం ఖమ్మం జిల్లాలో వివిధ మండలాల్లో ఆందోళనలు చేపట్టారు.ఖమ్మం పట్టణం గాంధీ చౌక్ సెంటర్ నందు గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ కేవలం కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టించి చంద్రబాబు ను జైలుకు పంపించారని, ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టించే విధంగా గవర్నర్ ఆమోదం లేకుండా విధి విధానాలు పాటించకుండా తప్పుడు కేసులు పెట్టి దిగజార్చలనుకోవడం హర్షించదగ్గ విషయం కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య ,తెలుగు యువత నల్లమల రంజిత్,సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉబ్బేపల్లి అశోక్,గోపి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టేవాడ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండలంలోని 31 గ్రామపంచాయతీలకు కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియమించాలని మండల అధ్యక్షులు రమేష్ నాయక్ మంగళవారం తెలియజేయగా బుధవారం మట్టేవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వాసంపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులు ఎస్ కె అన్వర్ పాష, ప్రధాన కార్యదర్శి పెనుక.అశోక్ కార్యదర్శిగా ఈసం రమేష్, సహాయ కార్యదర్శిగా కల్తీ వినయ్, కోశాధికారి దొంతోజు సదానందం లను నియమించినట్టు మండల అధ్యక్షులు నూనావత్.రమేష్ నాయక్ పత్రికా ప్రకటన లో తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకుబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు గోపగాని యాదగిరి గౌడ్ సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లాల్ నాయక్ జన్మదిన సందర్భంగా అన్నదానం



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని మాల్ కేంద్రంలో బీజేపి లాల్ నాయక్ గారి జన్మదిన వేడుకలను సంధర్బంగా మాల్ లో ఉచిత వైద్య శిబిరం మరియు అన్నదానం నిర్వహించారు లాల్ నాయక్ మాట్లాడుతూ అన్నీ దానాల కన్న అన్నదానం గొప్ప నైనది పతి యొక్కరు ఉచిత వైద్య శిబిరాన్ని కూడ విజయావంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దావా.శ్రీను, కుక్కుడపు రామకృష్ణ, కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరి శెట్టి అనిత సందుపట్ల రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, బాల్ జంగయ్య,ముడిగ వెంకటయ్య, గోవింద్ రాజు, పల్లెపు శ్రీను, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

# హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

## పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

**పెద్దవంగర మండలం శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీకి షాక్ తగిలింది.వడ్డేకొత్తపల్లి, మోత్య తండా నుండి సుమారు 300 మందికార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వడ్డెకొత్తపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న నాయక్,మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి,పెద్దవంగర మండల బీ సి సెల్ అధ్యక్షులు బండారి వెంకన్న, మండల ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, తెలంగాణ వడ్డెర సంఘము మండల అధ్యక్షుడు దండుగల ఎల్లయ్య, వార్డ్ మెంబెర్ మాలోత్ సోమ్లా నాయక్, దండుగల నర్సమ్మ, ఎల్లయ్య,మాజీ వార్డ్ సభ్యులు జాటోత్ చందర్, మోత్య తండా బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భూక్యా పాండు,యూత్ నాయకుడు చట్టు యాకన్న,మాజీ వార్డు సభ్యులు తూర్క భాస్కర్,మైనారిటీ నాయకులు సైదులు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండలం అధ్యక్షుడు ముద్దసాని సురేష్,మాజీ పిఏసిఎస్ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



హమ్య నాయక్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్,అనపురం శ్రీను,ముత్యాల పూర్ణచందర్,తోటకూరి శ్రీనివాస్,శ్యామ్,జలాలుద్దీన్,జగ్గానాయక్,గోపాల్ నాయక్,వెంకన్న నాయక్,సీతారాం నాయక్, అనపురం వినోద్, అనపురం వెంకన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# మల్లికార్జున హైస్కూల్లో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు




- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి పొంది ఉండాలి
- ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ క్రిష్ణయ్య

**చౌటుప్పల్ . శుభ తెలంగాణ :**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహన చోదకులు అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడతాయని చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ కృష్ణయ్య అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని మల్లికార్జున హై స్కూల్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై ఎస్ కృష్ణయ్య ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బుధవారం ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ కృష్ణయ్య మాట్లాడుతూ ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ లో భాగంగా ప్రతి ఒక్కరు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనం నడిపే వారికి 18 సంవత్సరాల వయసు ఉండాలని తప్పక డ్రైవింగ్ లైసెన్స్ పొంది వాహనాలు నడపాలని అన్నారు. వాహనాలను ఓవర్ స్పీడ్ లో నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని అన్నారు. వాహనాలను బయటకు తీసేటప్పుడు వాటి టైర్లలో గాలి ఉన్నది లేనిది ఒకసారి చెక్ చేసుకోవాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ లో ఇతర వ్యక్తులతో మాట్లాడరాదని అన్నారు. టూ వీలర్ పై వెళ్లేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కువమంది అవగాహన లోపం, అధిక వేగం, నిర్లక్ష్యం, మద్యం తాగి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్ వంటి తదితర తప్పులు వల్ల వారు ప్రమాదాల బారిన పడటమే కాకుండా ఎదుటివారిని కూడా ప్రమాదాల బారిన పడవేస్తారని ఇటువంటి వారిని తగు జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలు డ్రైవింగ్ చేయాలని సూచించారు. రహదారి నియమ నిబంధనలు భద్రతలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కే ఇద్దయ్య, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నానక్ రాంగుడా లో బి టి రోడ్డు నిర్మాణం పనులను అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగుడా లో రూ 120 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న బి టి రోడ్డు నిర్మాణం పనులను మాజీ కార్పొరేటర్ సాయిబాబా మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో మంత్రి కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ నానక్ రామ్ గూడ లో రింగ్ రోడ్డు నుండి దివంగత, ప్రముఖ సినీ హీరో కృష్ణ ఇంటి వరకు 1కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయం తో బి టి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరం అని, వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల ను పునరుద్ధరించడం జరిగినది అని, అన్ని కాలనీ లలో మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , బి టి రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, అన్ని రకాల మౌలిక వసతుల తో, అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనాలుగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు. మరియు మధుర నగర్ లో జరుగుతున్న యు జి డి నిర్మాణం పనులను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ ఈ శ్రీనివాస్ ,డి ఈ విశాలాక్షి, ఏ ఈ జగదీష్ , వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్ , గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు %వీణ% ఇబ్రహీం, దారుగుపల్లి నరేష్, మల్లేష్ , రమేష్ ,నారాయణ, సంతోష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి నిలిచిన అంగన్వాడీ భవనాలను నిర్మించాలి

కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలో పలు గ్రామాలో అసంపూర్తి నిలిచిన అంగన్వాడీ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం న్యాణమైన సన్న బియ్యం సరఫరా చేయాలని ఆమె కోరారు.గ్రామాల్లో కొన్ని చోట్ల మిషన్ భగీరథ నీళ్ళు సరిగా రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు.అధికారులు స్పందించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.

# అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమ్మెకు మద్దతు తెలియజేసిన హాథిరాం నాయక్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటున్న అంగన్వాడి వర్కర్స్



**టేకులపల్లి శుభ తెలంగాణ :** టేకులపల్లి మండల కేంద్రంలో ఐ సి డి ఎస్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న అంగన్వాడీ మినీ అంగన్వాడీ టీచర్స్ ఆయాల నిరవధిక సమ్మె పూర్తి మద్దతు తెలియజేసిన తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హథిరామ్ నాయక్ వారు మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని వారికి భీమా సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణంచాలని రిటర్మెంట్ బెనిఫిట్అంగన్వాడీ టీచర్స్ కు 10 లక్షలు హెల్పర్స్ కు 5లక్షలు ప్రకటించాలని ప్రభత్యాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఉద్యోగ సంఘం నాయకులు సురేష్ నాయక్ రాంబాబు అంగన్వాడీ నాయకురాలు శకుంతల రాజేశ్వరి ఇందిర సంధ్యారాణి విజయ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాలుగోన్నారు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com